బిడ్డన్ని వొ త్తిగించుకుంటూ. మిసెస్సు ఎలూఫ్ "నీ మొగు డెవరు?" అని బ్యాటరీలైటు 'లి'కత్తె ముఖమ్మీదికి వేసింది. "అది నా పెళ్లాం" అన్నాడు 'లి'గాడు. "ఆ బిడ్డడు?" అంది మిసెస్సు ఎలూఫ్. "మా పిల్లదేనమ్మా!" అంది 'లి'గాని అంగన.

"నీ భర్త తాగడు మిక్కిలి మంచివాడు" అంది మిసెసు ఎలూఫ్. "ఏంరా? తాగుడికి కాదంట్రా పోయిందీపొద్దు నివు?" అంది 'లి'కత్తె. 'లి'గాడు "కమ్మని రొట్టెట్టారే అమ్మగారు. కల్లులొట్టి యికనెల్లే!" అన్నాడు. మిస్టర్ ఎలూఫ్ తెలివిని బిడ్డాడేమో ఊరికే సిగ్గుపోతున్నాడు. మిసెసు ఎలూఫ్ 'లి'గానితో "కూలీ! నా మగవిని నాతోకూడా ఇంటికి జాగర్తగా తీసికొస్తివా నీకోరూపాయ ఇస్తాను" అంది. "అక్కర్లేదమ్మా కుసంత గంజి తాగితే దొరగారికి నడకబ్బుద్ది" అంటూ 'లి'కత్తె తన మగని కోసమని ముంతలో పెట్టివుంచిన చప్పని చలిగంజి తెచ్చి మిస్టర్ ఎలూఫ్ ముందుపెట్టింది. మిస్టర్ ఎలూఫ్ గడగడా బెడ్‌కాఫీలాగు ఆ గంజి తాగి "థాంక్సు" అన్నాడు.

ఉషఃకాంతులు చిరునవ్వు నవ్వినాయి. పగటిపూటా అది? ఎవ్వాని జీవిత గ్రంథంలోనూ క్రొత్తపుటా అది?

## ఉస్తి

అతి వాస్తవికతగా ఈ కథ వ్రాయాలీ అంటే, వారం దగ్గరనుంచీ ప్రారంభించాలి. ఆనాడు ఆదివారం. పట్నంలో కొట్లు, కూరగాయల అంగడినుండి బంగారు వెండీ అమ్మే షరాబుల అంగళ్ళవరకు మూసివేసియున్నాయి. ఉదయం

గాకుండా చేయలేదు ఆమె. కురిసే వానను వారించలేదు ఆమె! పిడుగడ్డా మంచిదే. వడగళ్లు ఘణుగుమణుగు గుండుల్లాంటివిపడి తన్ను అణగారించినా మంచిదే. అనేటంత నిరాశతో. ఆనిరాశ తోనే అత్యాశతో-ఎర్రని ఉస్తిపళ్ళు. పచ్చని ఉస్తికాయలు కోసి గుడ్డపీలికలో పడేసుకుంటూవుంది. హఠాత్తుగా కింది కొండా, పైకొండాకూడా చిల్లడ్డట్టు గునపాల్లాంటి వర్షధారముందు దిగి, గాలి అందుకుని అదే కొరడాల్లా మారి చుర్రు చుర్రు ఆమె వొంటినంటి. అరే! ఆమె పిలువెల్లా కొయ్యబార చేసింది. జారిపోతూంది కొండనుండి క్రింద పాతాళంలోకి అమాంతంగా. చెయ్యి అలా చాచింది. ఒక ఉస్తిపొద అందింది. ముళ్ళున్నదే! అయితేం! ఆమె కుడి గుప్పిటకు పట్టిచ్చింది. అలా పట్టేసింది పొదను. ఆ పొద వ్రేళ్లు ఎంత లోతుగా నాటుకుపోయివున్నాయో. ఎటువంటి జిగురుమట్టిని పెనేసుకుపోయివున్నాయో. ఆమె బరువంతా వ్రేలాడి కొండను దిగలాడుతూవున్నా పొదమాత్రం జంకలేదు, జరగలేదు. ముళ్ళు ఆమె వొంటిని చీరుకుపోయి ఆమె కండగల భాగాలన్నీ నెత్తురు చిమ్ములుగా చేసి పారేసింది. కాని ఆమె పట్టు వీడలేదు. పొద బెసకలేదు.

అంతట వాన వెలిసింది. వాన వెలిసీ వెలవడంలో ఎవడో వచ్చి ఆమె వొళ్ళు నిమిరినట్టయింది. నిలువునా ఆమె గరిపొడిచింది. అతడు "నీ శరీరాన్ని ముళ్లేవో, గగుర్పుళ్లు ఏవో? నీ శరీరాన్ని నెత్తురు చిమ్ము లేవో, ఉస్తిపళ్ళేవో? తెలియనేర కున్నాను. కొండనుండి పైకెత్తడంలో పొదే వచ్చేస్తుందో నీవే వచ్చేస్తావో?" అంటూ ఆమెను లేవనెత్తాడు. "నాయనా! నన్ను లాగి పారేసినాగాని పొదను లాగిపారవేయకు" అంది

ఆమె. "నిన్ను లాగి పారవేయడంలేదు. లేవనెత్తుతున్నాను" అన్నాడు అవల వ్యక్తి. "పొదను ?" అంది ఆమె. "అదే యోజిస్తున్నాను. నిన్ను దానినుండి కేటాయించలేకుండా వున్నాను" అన్నాడు ఆ వ్యక్తి.

"ఈ మాత్రం మగవాడు ఈ కొండ నింకా వున్నాడంటే చాలు. నాకు నేనే పొదనుండి కేటాయించుకొని లేచి ప్రాణాల్తో దిగిపోగలను. నా కెవరి సాయమూ అక్కరలేదు" అంది ముసల్ది.

అవలవ్యక్తి "అయితే నే నెవర్నో నీకు ఆనానా? లేను?" అన్నాడు. ముసల్ది-"ఆనవాలు లేకుండుటమేమిటి? దేవుడవు! నా పాలి శ్రీ మహావిష్ణువువు. నే నెప్పుడు తలుచుకుంటే అప్పుడు ప్రత్యక్ష మౌతూండు నాయనా! నాయనా!" అంది.

అంటూ అమ్మహాపట్నపు నడివీధిలో కుళ్లు కాలువను కప్పే రాతి మెట్టుమీద అలా కూలబడే కళ్లు తెరిచింది.

అరుగుమీద పోగుపోసిన వుస్తికాయలుగాని, వుస్తిపళ్లు గాని లేవు. చుట్టూ క్రితం మూగి బేరమాడుతూ ఆమెను వేపుకు తినే ప్రజానీకంలేదు. వాళ్లో మాత్రం రెండుమూపాయల చిల్లర, తవ్వెడు నూకలూ వున్నాయి.

నిజంగా ఆ పట్నవాసస్థులు ఆమె నొక బిచ్చకత్తెగా భావించారేగాని స్వప్నావబోధిగా పరిగణించలేదేమో అని నాఊహ. పాఠకులారా! మీ ఊహ ఏమిటి? వుస్తికాయలు, పళ్లు కొనుక్కున్నారంటారా? లేదు. వుస్తికాయలు, వుస్తిపళ్ళు మేకలు తినేశాయి. కాకులు చిమ్మివేశాయి.